# సజావుగా సాగేందుకు సహకరించాలి

- మంచిర్యాల కలెక్టర్ బదావత్ సంతోష్
- అకారులతో సమావేశం



మాట్లాడుతున్న కలెక్టర్ బదావత్ సంతోష్

నస్పూర్, నవంబర్ 1: ఎన్నికలు సజావుగా సాగేందుకు అన్ని పార్టీల అభ్యర్థులు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ మోతీలాల్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాములు, డీసీపీ సుధీర్ రాంనాథ్ కేకన్‌తో కలిసి బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ కోసం జిల్లాలో 741 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో 1500 మంది ఓటర్లు మించి ఉండకుండా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ఈ నెల 3న నోటిఫికేషన్ విడుదలవుతుందని, 10వ తేదీన నామినేషన్లు సమర్పించేందుకు ఆఖరు తేదీ, 13న నామినేషన్ల పరిశీలన, 15న నామినేషన్ల ఉపసంహరణ, 30న పోలింగ్, డిసెంబరు 3న కౌంటింగ్ జరుగుతాయని, డిసెంబరు 5 వరకు నిబంధనలు అమలులో ఉంటాయన్నారు. ప్రతి రోజు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గంలో చెన్నూరు తహసీల్ కార్యాలయంలో, బెల్లంపల్లి నియోజకవర్గంలో బెల్లంపల్లి తహసీల్ కార్యాలయంలో, మంచిర్యాల నియోజకవర్గంలో రాజస్వ మండల అధికారి కార్యాలయంలో నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా అభ్యర్థులు నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా నామినేషన్ దాఖలు, బ్యాంక్ ఖాతా, ఖర్చు, తదితర వివరాలపై సూచనలు చేశారు.

### చెక్‌పోస్టుల వద్ద తనిఖీ

హాజీపూర్, నవంబర్ 1: జిల్లాలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ బదావత్ సంతోష్ సూచించారు. గుడిపేట వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును మంచిర్యాల నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి రాములుతో కలిసి బుధవారం తనిఖీ చేశారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందునా, అప్రమత్తంగా ఉండాలన్నారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం ముల్కల్లలోని ఐజా ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. కౌంటింగ్ రోజున విధులకు హాజరయ్యే అధికారులు, సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలను కల్పించాలని, అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుంగా అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.


బీఎస్పీకి రాజీనామా ప్రకటిస్తున్న ఆ పార్టీ జిల్లా ఇన్‌చార్జి ఆకుల రవికుమార్

# బీఎస్పీకి ఎదురుదెబ్బ

- ఆసిఫాబాద్ జిల్లా ఇన్‌చార్జి ఆకుల రవికుమార్ రాజీనామా

ఆసిఫాబాద్, నవంబర్ 1: బీఆర్‌ఎస్‌కు బిగ్‌షాక్ తగిలింది. ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ వైఖరితో తాము పార్టీని వీతున్నట్లు బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జి ఆకుల రవికుమార్ తెలిపారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యకర్తల అభిప్రాయలు తీసుకోకుండా ఓడిపోయే అభ్యర్థులకు టికెట్లు ఇస్తున్నారని ,ఒక్క సిర్పూర్‌లో గెలుపు కోసం రాష్ట్ర వ్యాప్తంగా పార్టీని నాశనం చేస్తున్నారని విమర్శించారు. ప్రవీణ్ కుమార్ ఇంకా పోలీస్ అధికారిగా వ్యవహరిస్తున్నాడని నిత్యం ప్రజల్లో ఉండే కార్యకర్తల అభిప్రాయం తీసుకోకుండా ఎన్నికల్లో ముందుకు వెళ్తున్నట్లు చెప్పారు. సీనియర్ నాయకులు వైరగడే పోశం, జిల్లా ఉపాధ్యక్షుడు ముదాస్సిర్ హుస్సేన్, నాయకులు మహ్మద్ సిరాజ్, కెరమెరి మండలాధ్యక్షుడు భీంరావు, జైనూర్ మండలాధ్యక్షుడు సుభాష్ తదితరులు రాజీనామా చేశారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED
jobs Apply Now!
★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

పాస్‌పోర్ట్ పోయినది
నేను శేక్‌జహిరిద్దిన్ తండ్రి: శేక్ హహెబ్బిన్ ని॥ఇ.నెం.2-2-242, అంబెద్కర్‌పేట్ ఆదిలాబాద్ జిల్లా, తెలంగాణ నాయొక్క పాస్‌పోర్ట్ నెం. P0182521 తేది: 22.08.2023 రోజున ఆదిలాబాద్ నుండి నిర్మల్‌బస్టాండ్ నుండి రాంనగర్, ఆస్తా కాలనికి బైక్‌పై ప్రయాణించగా ఎక్కడో పడిపోయింది దొరికినవారు ఈ క్రింది సెల్: 6301565183 కు తెలియజేయగలరు.

BUSINESS OFFER
★ ప్లాస్టిక్ కవర్లకు ప్రత్యామ్నాయం, పర్యావరణానికి అనుకూలం. 100% ఆర్గానిక్ విలువలతో తయారవుతున్న *బయోడిగ్రేడబుల్* కవర్లను మార్కెటింగ్ చేయుటకు డిస్ట్రిబ్యూటర్లు, డీలర్లు మరియు మార్కెటింగ్ సిబ్బంది కావలెను. సంప్రదించండి: 9848211153, 9490786468.
NT-320324-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

# బాధ్యతాయుతంగా నిర్వర్తించాలి

- కలెక్టర్ హేమంత్ సహదేవరావు


అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్ హేమంత్

ఆసిఫాబాద్ టౌన్,నవంబరు 1: ఎన్నికల విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. జిల్లా కేంద్రంలోని డా. రాజేంద్రప్రసాద్ బీఈడీ కళాశాలలో ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు ఈవీఎం, వీవీ ప్యాట్లపై బుధవారం ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శాసనసభ నియోజకవర్గ ఎన్నికలలో భాగంగా జిల్లాలో ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి ఎన్నికలు సజావుగా సాగేందుకు కృషి చేయాలని తెలిపారు. జిల్లాలోని సిర్పూర్, ఆసిఫాబాద్ నియోజకవర్గాల్లో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, ఇందుకుగాను 597 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా ప్రతి అంశాన్ని వీడియోగ్రఫీ చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమాల్లో ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, నోడల్ అధికారులు, జిల్లా అధికారులు, తహసీల్దార్లు, మాస్టర్ ట్రైనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వివిధ కారణాలతో ఇద్దరి ఆత్మహత్య

సీసీసీ నస్పూర్, నవంబర్ 1: వివిధ కారణాలతో సీసీసీ నస్పూర్‌కు చెందిన ఇద్దరు ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ రవికుమార్ తెలిపారు. సీసీసీ నస్పూర్ రాంనగర్‌కు చెందిన పాలకుర్తి క్రాంతికుమార్(38) ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఆత్మహత్యకు పాల్పడినట్లు చెప్పారు. హోటల్‌లో పనిచేసే క్రాంతికుమార్ రాంనగర్ ప్రాంతంలో నివాసముంటున్నాడు. అనారోగ్య సమస్యలతో ఆయన పనికి కూడా వెళ్లడంలేదని, దీంతో ఆర్థిక ఇబ్బందులు ఎక్కువై మనస్తాపంతో ఇంట్లో ఎవరులేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని ఆయన తెలిపారు. భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. క్రాంతి కుమార్ తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## వ్యక్తి నిందించాడని ఆత్మహత్య

సీసీసీ నస్పూర్‌లోని విలేజ్‌శ్రీరాంపూర్‌కు చెందిన అసంపల్లి శంకర్(48) ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్ఐ రవికుమార్ తెలిపారు. వెల్డింగ్ పనులు చేసుకునే శంకర్ ఠాగూర్ నగర్‌కి చెందిన కుమార్ ఇంటి దగ్గర పైపులు ఎత్తుకెళ్లాడని శంకర్‌ను కుమార్ నిందిస్తూ బూతులు తిడుతూ కొట్టారు. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన శంకర్ శ్యాంనగర్ శివారులోని గోదాం సమీపంలో గల వేప చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. కుమారుడు శ్రీసాయికుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు శంకర్ మృతికి కారణమైన కుమార్‌పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

## పులిపిల్లల సంచారం

నెన్నెల, నవంబర్ 1 : కుష్నపల్లి ఫారెస్టు రేంజ్ పరిధిలోని రంగపేట బీట్‌లో రెండు పులి పిల్లలు సంచరిస్తున్నట్లు వాహన దారులు చెప్పారు. మంగళవారం రాత్రి బెల్లంపల్లి నుంచి జన్కాపూర్‌కు వెళ్తుండగా రెండు పులి పిల్లలు రోడ్డు దా టుతూ కనిపించాయని శేఖర్ అనే ప్రయాణికుడు అటవీ అధికారులకు సమాచారం అందించారు. రాత్రి కుష్నపల్లి రేంజ్ అధికారులు పిల్లలు సంచరించిన స్థలానికి చేరుకొని సమాచారం ఇచ్చిన వ్యక్తితో మాట్లాడారు. ఆయన పిల్లలు వచ్చిన స్థలాన్ని చూపించగా అటవీసిబ్బంది ఆ ప్రాంతంలో రాత్రి వేళ గాలించారు. బుధవారం ఉదయం కూడా అధికారులు పులి పిల్లల కోసం ఆరా తీశారు. కానీ ఎలాంటి గుర్తులు కనిపించలేదని అధికారులు తెలిపారు.

## నకిలీ మెసేజ్‌లు నమ్మొద్దు

గర్మిళ్ల, నవంబరు 1: నకిలీ సందేశాలు నమ్మి మోసపోవద్దని సైబర్ క్రైమ్ ఏసీపీ డాక్టర్ రాజేశ్ అన్నారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని వివేకావర్ధిని డిగ్రీ కళాశాలలో జాగృతి దివస్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా సైబర్ నేరాలకు గురికాకుండా జాగ్రత్తలను వివరించారు. ఇంటి వద్ద తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పించాలని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# హింసా రాజకీయాలపై చర్యలు తీసుకోవాలి

- మంచిర్యాల కలెక్టర్‌కు విప్, ఎమ్మెల్యేల వినతి

నస్పూర్, నవంబర్ 1: మెదక్ ఎంపీ, దుబ్బాక బీఆర్‌ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయ త్నం చేయించిన కాంగ్రెస్ పార్టీ హింసా రాజకీయాలపై చర్యలు తీసుకోవాలని కోరు తూ బుధవారం ప్రభుత్వ విప్, చెన్నూరు ఎమ్మెల్యేబాల్క సుమన్, మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్‌రావు, బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య బుధవారం కలెక్టర్ బదావత్ సంతోష్‌ను కలిసి వినతి పత్రం అందించా రు. అనంతరం వారు మాట్లాడుతూ పదేండ్లలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే కల్లోలం అని, ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో ఫ్యాక్షన్ , హత్యా, హింసా రాజకీయాలు చేశారని మండిపడ్డారు. బీఆర్‌ఎస్ అభ్యర్థులకు రక్షణ కల్పించాలని కలెక్టర్‌కు విన్నవించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేఅరవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కోనప్ప గెలవాలని తిరుమలలో పూజలు


తిరుమలలో కోనప్ప చిత్రపటంతో యువకులు

పెంచికల్ పేట్, నవంబర్ 1: మండలంలోని కొండపల్లి గ్రామానికి చెందిన యువకులు టీటీడీలో సిర్పూర్ ఎమ్మెల్యేగా కోనప్ప గెలవాలని మొక్కలు తీర్చుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఎమ్మెల్యే కోనేరు కోనప్ప చిత్ర పటంతో అభిమానం చాటుకున్నారు. కోనప్ప భారీ మెజార్టీతో గెలుపొందిన తర్వాత మళ్లీ దర్శించుకుంటామని మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి యువకులు పల్లెం హనుమంతు,కుబేడే మధుకర్, సంజీవ్ ,బుర్ర అశ్విత్ ,ఉపాసి ఓంకార్,అరుణ్ ,వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యాత్మక ప్రాంతాలపై దృష్టి


మాట్లాడుతున్న ఎస్పీ సురేశ్ కుమార్

తిర్యాణి, నవంబర్ 1: మావోయిస్టు ప్రభాత ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు కుమ్రంభీం ఆసిఫాబాద్ ఎస్పీ సురేశ్ కుమార్ అన్నారు. మండలంలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన గొపెర పంచాయితీ పరిధిలోని బొజ్జుగూ డ పోలింగ్ కేంద్రాన్ని బుధవారం సందర్శించి పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓటు వేయడానికి ఎవ రు భయపడ వద్దన్నారు. యువత వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. అపరిచిత వ్యక్తుల సమాచారం తెలిస్తే వెంటనే సంబంధిత పోలీసులకు సమాచారం అందించారు. కోరారు. ఎలాంటి సమస్యలున్నా పోలీసులను సంప్రదించి పరిష్కరించుకోవాలని సూచించారు. ఆసిఫాబాద్ డీఎస్పీ వెంకటరమణ,సీఆర్‌పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ విజయ్ రఘువరన్, ఎస్ఐ రమేశ్, తదితరులు పాల్గొన్నారు.